www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 30, నవంబర్ 2024
పేజీలు: 04



## మాలల సింహ గర్జనకు తరలిరావాలి

2

- మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్

# పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది..

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, రాయపర్తి, పెద్దవంగర, మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 163మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు రూ.56,42,500 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. పేదలకు మిగతా 2లో..



## చంద్రసాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల

- విడుదల చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

వివరాలు 02లో..



## రైతు పండుగ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



2వ పేజీలో..






# పేదల అభివృద్ధియే లక్ష్యంగా
# కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. సంక్షేమ పథకాలు, అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని,అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనైనా, తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజలందరికీ సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, తూనం శ్రవణ్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.



# రైతు పండుగ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 29:**

ప్రజా పరిపాలన విగ్రహాస వేడుకల్లో భాగంగా రెండవ రోజు రైతు పండుగ సదస్సులో నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నీటి నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు లాభదాయకమైన వ్యవసాయ పద్ధతులు వివిధ పంటల ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని తెలియజేశారు అదేవిధంగా నేటి తరానికి ఈ ప్రభుత్వము అండదండగా ఉంటుందని రైతును రాజు చేసే దిశగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ ఏ రైతు పండుగ కన్నుల పండుగగా సాగుతుందని, రైతులు ఆధునిక పద్ధతులతో సేంద్రియ వ్యవసాయంలో కూడా ముందు ఉండాలని సుస్థిర వ్యవసాయము చేయాలని సూచించడం జరిగినది. అదేవిధంగా రైతులు ఏర్పాటు చేసిన స్టాళ్లను వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పాల్గొన్నారు.






## చంద్రసాగర్ ప్రాజెక్టు నుండి
# సాగునీరు విడుదల

## విడుదల చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్-నవంబర్ 29:**

అచ్చంపేట మండలం చంద్ర సాగర్ రిజర్వాయర్ నుండి రబీ సీజన్ పంటకు అవసరమయ్యే సాగునీటిని అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విడుదల చేశారు చంద్ర సాగర్ రిజర్వాయర్ కింద ఉన్నటువంటి ఆయకట్టు 1500 ఎకరాలకు భూమి సాగు కోసం అవసరమయ్యే నీటిని సంబంధిత ఇరిగేషన్ శాఖ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది గతంలో చంద్రసాగర్ రిజర్వాయర్ కింద 1200 ఎకరాలు భూమి మాత్రమే సాగులో ఉన్నది అది 300 ఎకరాలు పెరిగి 1500 ఎకరాల సాగులోకి వచ్చింది. చంద్రశేఖర్ కాల్వకు కొన్ని చోట్ల మరమ్మత్తులు చేయవలసిన అవసరముంది దానికి సంబంధించిన ప్రతిపాదన ఇరిగేషన్ శాఖ అధికారులు సిద్ధము చేయడంతో త్వరలోనే ఇరిగేషన్ శాఖ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయించి కాలువ పనులను పూర్తి చేయడం జరుగుతుందని. శ్రీశైలం ప్రాంతానికి దగ్గర ఉన్నటువంటి ఈ చంద్ర సాగరను పర్యటక ప్రాంతంగా మార్చ డానికి కృషి చేస్తామన్నారు చంద్రసాగర్ లో గత కొన్ని రోజుల క్రింద చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది దీని ద్వారా మత్స్యకారులు సొసైటీ లబ్ధి పొందే అవకాశం ఉందని త్వరలో అచ్చంపేట నియోజకవర్గం సాగునీటి ప్రాజెక్టులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి బాలస్వామి ఏఈ రమేష్ ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు విజయ డైరీ చైర్మన్ నరసయ్య యాదవ్ మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ జెడ్పీటిసి మంత్రి నాయక్,కాసన్న యాదవ్ స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.





# మాలలు సింహ గర్జనకు తరలిరావాలి

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి) ఆర్.భరత్-నవంబర్ 29:**

డిసెంబర్ 1నా హైద్రాబాద్ సికింద్రా బాద్ పెరేడ్ గ్రౌండ్లో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహ గర్జన కు అచ్చంపేట నుండి మాలల అంత కలిసి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్ పిలుపు నిచ్చారు. అచ్చంపేట మండలం లో చందాపూర్ వివిధ గ్రామాల లో పర్యటించరు. మాలలు అంత ఐక్యంగా ఉండి హక్కులు సాధించు కోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు ఎనూపోతుల అనిల్, బిజ్జులరవీందర్, ప్రభాకర్, అభి శ్రీను, శివ శంకర్, లక్ష్మణ్, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా న్యాయ సేవలు

### -జిల్లా సెషన్స్ కోర్టు ప్రభుత్వ ప్లీడర్ డి. కిరణ్ కుమార్.



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ నాయకుడిగానే కాకుండా జిల్లా సెషన్స్ కోర్టు ప్రభుత్వ ప్లీడర్ గా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యన వారధిగా నిలిచి న్యాయ సేవలు అందిస్తానని ప్రభుత్వ ప్లీడర్ దేవరాజు కిరణ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారం ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి కృషి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలవతో తనకు మూడేళ్లపాటు జిల్లా సెషన్స్ కోర్టులో ప్రభుత్వ ప్లీడర్ గా న్యాయ సేవలు అందించే అవకాశం దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా తన తండ్రి రామ్ కిషన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా న్యాయవాదిగా ప్రజల పక్షాన నిలిచి ఎన్నో సేవలు అందించారని ఆయన బాటలోనే తాను కూడా పయనిస్తానని పయనిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటుగా చిన్నారెడ్డికి శిష్యుడిగా పనిచేయడం వల్లనే తనకు గతంలో పలుమార్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవకాశం కలిగి చాలా మంది నేరస్తులకు శిక్షలు వేయించిన అవకాశం దక్కిందన్నారు. అలాగే జిల్లా సెషన్స్ కోర్టులో కూడా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచి న్యాయ సేవలు అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. కృష్ణ, గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంద్రాతి గణేష్ గౌడ్, కోళ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాగి వేణు, ఖమర్ మియా, పరశురాం, అబ్దుల్లా, ఆనీస్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్లీడర్ కు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ న్యాయవాది దేవరాజు కిరణ్ కుమార్ ప్రభుత్వ ప్లీడర్ గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్ శుక్రవారం తన షాప్ లో ఆయనకు శాలువా కప్పి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పేద ప్రజలకు సేవలు అందిస్తూనే న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ 3 ఏళ్ల కాల వ్యవధి ఉన్న జిల్లా సెషన్స్ కోర్ట్ కు ప్రభుత్వ ప్లీడర్ గా నియమితులు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. కోర్టులో ప్రజల పక్షాన నిలిచి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని సూచించారు.



# ఆధ్యాత్మికత పవిత్రమైన మాసం కార్తీక మాసం

### కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 29:**

న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్ట సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ లోని శ్రీ దేవి పోచమ్మ శివాలయంలో కార్తీక మాసం చివరి శుక్రవారనీ పురస్కరించుకొని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు అశోక్ తో కలిసి జంపన ప్రతాప్ అమ్మవారికి అభిషేకం, 350 శివలింగాలకు జలాభిషేకం, ఆలయం గర్భగుడిలోని శివలింగానికి అన్నపూజ చేపట్టారు. అనంతరం దేవాలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కార్తీక మాసం చాల పవిత్రమైనదని ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తి శ్రద్దలతో భక్తులు పూజలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ రావు, వెంకటేష్, మధు, సిద్ధార్థ, అర్చకులు శేషాచారి, గండే రమేష్, శోభారాణి, అరవింద్, అపూర్వ, నవీన్, గాయత్రీ, టీంక్ గౌడ్, రామారావు, ఉష, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించాలి



### ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యుల డిమాండ్

**దంతాలపల్లి(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 29**

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (యంసిపిఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు డిమాండ్ చేశారు. దంతాలపల్లి మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంసిపిఐ ఆధ్వర్యంలో దంతాలపల్లి తహసీల్దార్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఆసరా పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులు, వితంతు, ఒంటరి, గీత కార్మికుల పింఛన్లను రూ.4వేలకు పెంచాలని కోరారు. వికలాంగులకు రూ.6వేల ఆసరా పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని అన్నారు. రైతు రుణమాఫీని అర్హులందరికీ పూర్తిగా అమలు చేయాలని కోరారు. రూ.2లక్షలకు పైన రుణాల మాఫీ కోసం వేలాది మంది రైతులు ఎదురు చూస్తున్నారని, వెంటనే రూ.2లక్షల పైనున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసి, వారి లోన్ రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని కోరారు. కొత్త రేషన్ కార్డుల కోసం వేలాదిమంది ఎదురుచూస్తున్నారని వీరికి వెంటనే కొత్త రేషన్ కార్డులను ఇవ్వాలని అన్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత సాధించిన వారు వేల మంది ఉన్నారని, వారంతా దరఖాస్తులు చేసుకుని నాలుగేళ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. వెంటనే కొత్త ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నునావత్ బాలాజీ, గూగులోత్ కిషన్ పాల్గొన్నారు.


**ఎంపీపీఐ లో చేరికలు...**

దంతాలపల్లి మండలం దుబ్బతండాకు చెందిన పలువురు ఎంసిపిఐ లో చేరినట్లు జిల్లా కమిటీ సభ్యులు మరిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్చ నాయక్ తెలిపారు. తండాకు చెందిన నునావత్ బాలాజీ, గుగులోత్ కిషన్, లూనావత్ బావుసింగ్, బాలాజీ, గుగులోత్ రాజు లకు పార్టీ కండువాలు కప్పి చేర్చుకున్నట్లు వారు తెలిపారు. ప్రజా పోరాటాల్లో ఎంసీపీఐ ముందుంటుందని, పేదల కోసం పోరాడే అసలైన కమ్యూనిస్టు పార్టీ తమదేనని అని వారు అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలకు, పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి చేరుతున్నారని తెలిపారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటా.!

### -మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన పరశురాం యాదవ్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పరశురాం బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యం బారిన పడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శుక్రవారం జగత్ పల్లి లోని వారి నివాసానికి వెళ్లి పరశురాం సతీమణి మాధవి, కుమారుడు నందగోపాల్ యాదవ్, కుమార్తె పూజిత లను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కుమార్తె పూజిత ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భవిష్యత్తులోనూ సాయం చేస్తానని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ అనంత మద్దిలేటి, నాయకులు సుఖేందర్ రెడ్డి, కృపానంద్ గౌడ్, దత్తాత్రేయ రెడ్డి, చంద్రయ్య కృష్ణయ్య వెంకటేష్ కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ డిపార్ట్మెంట్, తాసిల్దార్లకు మెమోరండం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ : 29**



సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంకు సంబంధించిన రైతులు వెల్తురు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 421 425 426 427 435 436 గల సర్వే నెంబర్లలో జే గ్రూప్ , శుభ గృహ ఇన్ఫ్రా పేరు గల వెంచర్లో చోట వాగు ఎన్నో ఏళ్ల నుండి ప్రవహిస్తున్నది. వెంచర్ యాజమాన్యం ప్రస్తుతం సౌటవాగు ఈ పేరు గల వెంచర్లో మధ్యలో ఉన్నందు వల్ల దానిని దారి మళ్ళిస్తున్నారు కావున భవిష్యత్తులో ఆ శివారులోని భూములు పంటలు నష్టమయ్యే ప్రమాదం ఉన్నందున తగు చర్యలు తీసుకోగలరని మనవి వెల్టూరు గ్రామ రైతులు వెంకటేశం బాలయ్య విట్టల్ మల్లేశం రాజు శంకరయ్య,గొల్ల నవీన్ కుమార్,శేఖర్ గౌడ్,సిద్దాన్న, మల్లేపల్లి మల్లేశం,కొత్తగోళ్ళ మల్లేశం, %ఎ%.వెంకటేశం, చాకలి వెంకటేశం,నీరడి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలి





### జంపర్ తెగిపోయి విద్యుత్ లేక నార్లు ఎండిపోయి నష్టపోతున్న రైతులు

### జంపర్ కనెక్షన్ ఇచ్చి మాకు విద్యుత్ సరఫరా చేయాలని కస్న తండ రైతుల వేడుకోలు

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 29**

మండలంలోని కంఠయపాలెం గ్రామం కస్నా తండా శివారులో జంపర్ తెగిపోయి 15 రోజులు దాటుతున్నప్పటికీ కంఠయపాలెం లైన్మెన్ నిర్లక్ష్యంతో ఫోన్ చేస్తే పొంతనలేని సమాధానాల తో కాలం వెళ్లబుచ్చడం తప్ప కనెక్షన్ ఇవ్వకపోవడంతో నార్లు ఎండిపోయి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు.తండా శివారులోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కింద 15 నుండి 20 ఎకరాల సాగుభమి ఉందని వరి కోసిన తర్వాత నాలుగు రోజుల క్రితం నార్లు పోసి విద్యుత్ సరఫరా లేకపోవడంతో మోటర్లు నడవక నీరు అందక ఎండిపోతుందని... మళ్లీ విత్తనపు వడ్లకే 30 వేల రూపాయల పెట్టుబడి పెట్టి నష్టపోవడమే కాకుండా మళ్లీ 30 వేల రూపాయలు పెట్టి విత్తనపు వడ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విద్యుత్ ఉన్నతాధి కారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మన్, అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి కి ఫోన్ చేసి కంటాయపాలెం లైన్మెన్ రైతులతో పొంతన లేని సమాధానం చెప్పటమే కాకుండా నీకు పై అధికారులు బాగా తెలుసు కదా వాళ్లతో చేయించుకో అని అంటున్నాడని ఈ విషయంపై మీ వివరణ కోరగా అలాంటిది ఏమీ ఉండదు నేను చెబుతానని చెప్పి శుక్రవారం సాయంత్రం 6 గంటలు దాటినా కూడా స్పందించకుండా కనీసం కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా కనిపించలేదు. ఇప్పటికైనా విద్యుత్ జిల్లా ఉన్నతాధికారులైన స్పందించి కంఠయపాలెం గ్రామంలోని కస్నతండ రైతులు ఇబ్బందులు పడకుండా విద్యుత్ సరఫరా చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టి నిర్లక్ష్యం వహిస్తున్న లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరసింహ, మురళి, దేవేందర్ భాస్కర్, కమల తదితరులు ఉన్నారు.



# క్రమశిక్షణకు మారుపేరు గణిత ఎంఈఓ రాములు

**ఫోకర్ ప్రతినిధి (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) నవంబర్ 29**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నిజాంపేట్ మండలములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట యందు తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించనైనది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపేట గణిత ఉపాధ్యాయులు శ్రీవిద్య విజయ్ కుమార్, మేరీ హెలినా, గోవిందు నాయక్, నవనీత, రవికుమార్ లతో కలిసి నిజాంపేట హెడ్మాస్టర్ శ్రీనివాసరావు ,ఎంఈఓ రాములు ప్రశ్నా పత్రాలను విడుదల చేసి పరీక్ష నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో, రాములు , శ్రీనివాసరావు గారు లు మాట్లాడుతూ...

పిల్లల్లో దాని ఉన్న సృజనాత్మకత ను వెలికతీసేందుకు గణితంలో క్విజ్ నిర్వహించడం ,గణిత సూత్రాలను రంగోలి రూపంలో వేయించడం, చిత్రలేఖనం చేయించడం , శాస్త్రవేత్తల గురించి వక్తృత పోటీలు నిర్వహించడం వంటివి చేయడం వల్ల గణిత అంశాల పట్ల భయాన్ని పోగొట్టి ఇష్టాన్ని పెంచి విద్యార్థులు సకల శాస్త్రాలలో రాజు లాంటి శాస్త్రం గణిత శాస్త్రం దానిని అభ్యసించడం వల్ల జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని, జీవితంలో కచ్చితంగా, వేగత్వం తులనాత్మకత అలబడుతుందని, క్రమశిక్షణ అలబడుతుందని మ్యాథమెటిక్స్ ని సరైన మార్గంలో క్రమ పద్ధతిలో చేస్తేనే ఆన్సర్ వస్తుంది జీవితంలో అదే విధానాన్ని అవలంభించినప్పుడే విజయం సాధ్యమవుతుంది అనే విధానాన్ని విద్యార్థులకు బోధపడే విధంగా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లు మరియు శ్రీనివాస రామానుజన్ భారతీయ గణిత శాస్త్రవేత్త జయంతిని పురస్కరించుకొని మ్యాథ్స్ ఒలంపియాడ్ నిర్వహణ చేయడం జరుగుతుందని కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ ,దేవి సింగ్ గురూజీ, మారుతి, హరి, విజయ్ కుమార్ ,కాశీనాథ్ ,భారతి, విజయలక్ష్మి ,సురేఖ ,సుశీల విజయలక్ష్మి , లక్ష్మణ్, సత్యనారాయణ, స్వతంత్రం ,రాజు, సి ఆర్ పి వెంకట్రామిరెడ్డి స్వామి, నర్సింలు, భ్రమరాంబిక ,సుశీల తదితరులు పాల్గొన్నారు. పరీక్ష అనంతరం అక్కడే జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు తెలుగు మీడియం నుంచి ముగ్గురు ఇంగ్లీష్ మీడియం నుంచి ముగ్గురు రెసిడెన్షియల్ పాఠశాల నుంచి ముగ్గురు 9 మంది ఎంపికైనట్టుగా తెలంగాణ గణిత పోరం మండల అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఆర్థిక కార్యదర్శి గోవింద నాయక్, మహిళా కార్యదర్శి శ్రీవిద్య, హెలెన్ ,నవనీత ను తెలిపారు. జిల్లా స్థాయిలో డిసెంబర్ 11వ తారీఖున జరగబోయే మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ కు జడ్పీహెచ్ఎస్ నిజాంపేట విద్యార్థిని వసంత, భానుప్రియ, జడ్పీహెచ్ఎస్ నాగధర్ విద్యార్థి భరత్ కుమార్, అరుణ్, జడ్పీహెచ్ఎస్ ర్యాలమడుగు విద్యార్థిని జయలక్ష్మి, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు వైష్ణవి, భవాని, అశ్విని లు హాజరవుతారని తెలంగాణ గణిత ఫోరం సంగారెడ్డి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ,ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ తెలిపారు.



# దీక్ష దివాస్ తో గులాబీ శ్రేణులలో కొత్త ఉత్సాహం

### నేటితో దీక్ష దివాస్ 15 సంవత్సరాలు పూర్తి.

### కంటోన్మెంట్ లో టి.ఎన్. అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన నేతలు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 29:**

కెసిఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అని, ఆనాడు కెసిఆర్ పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, 3వ వార్డు బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్ లు అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ, 3వ వార్డులోని, టీ.ఎన్ శ్రీనివాస్, అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గులాబీ శ్రేణులు తెలంగాణ భవన్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాల క్రితం కెసిఆర్ దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, దీక్ష దివాస్ నేటితో 15 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు దేవులపల్లి శ్రీనివాస్, అబ్దుల్, వహాబ్, నరసింహా, శ్యామ్ రెడ్డి, పొన్నాల బాబు, కనకయ్య, ప్రకాష్, సురేష్, శ్రీను, దర్శన్, సంపత్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని ఆర్డీవోకు వినతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 29**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60 లక్షల మంది వ్యవసాయ కూలీలకు 12000 రూపాయల వేతన భృతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (%ఖుఅజూ౨ఎం% ) జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజపల్లి వీరన్న అన్నారు. శుక్రవారం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఇందుకుగాను సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముంజపల్లి వీరన్న మాట్లాడుతూ సంఘం పిలుపులో భాగంగా 25 నుండి 30వ తేదీ వరకు డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు, డిసెంబర్ 2న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం మీద ఆధారపడ్డ కూలీలు సరైన పని దొరకక పట్టణాలకు వలస పోలేక అర్ధ ఆకలతో జీవిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, భరించలేని విద్యా,వైద్యం ఖర్చులు వ్యవసాయ కూలీల జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలను గుర్తించి




వారికి జీవన భృతి కింద సంవత్సరానికి 12,600 చెల్లిస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల అన్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం చేసి వారిని కార్మికులుగా గుర్తించి భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా 14 కోట్ల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని వారికి సమగ్ర వేతన కూలీల చట్టాన్ని మోడీ సర్కార్ తీసుకురావాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం సంఘం జిల్లా బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని, జిల్లా కేంద్రం లో జరుగు ఆందోళనలో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘం ప్రధాన కార్యదర్శిసెగ్గం యాకయ్య, సీనియర్ నాయకులు ఊడుగుల రాములు, పల్లెల పాపారావు బూర్గుల మోష,కేశవులు, రవీందర్, బంగారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్

**ఫోకస్ న్యూస్, బాలానగర్, కంటోన్మెంట్ నవంబర్ 29:**



కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లో నివాసం ఉంటున్న వెంకటేష్ రెడ్డి, ఆక్సిడెంట్ కావడంతో నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి సోదరుడు అభినాశ్ రెడ్డి కూకట్ పల్లిలోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సహకారంతో, ముఖ్యమంత్రి సహాయనిదికి అప్లై చేయడం జరిగింది.. వారికి 2,50,000 రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఎల్ఓసి లెటర్ ను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా, బాధితుడి సోదరుడు అభినాష్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, లక్ష్మయ్య, సాధు ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా బాధితుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు, గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.